**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17.07.2018.**

# రైల్వే గేట్ మెన్ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ది.16.07.2018వ తేది విజయవాడ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సత్యన్నారాయణపురం రైల్వే ట్రైనింగ్ సెంటర్‌లో హత్యకు గురికాపడిన చెదలవాడ రాజు(32) రైల్వే గేట్ మెన్ హత్య ఉదాంతాన్ని సత్యన్నారాయణపురం పోలీసులు చేదించడం జరిగింది. హత్య చేసిన ప్రధాని నిందితుడు కండెల్లి శేఖర్ తన భావమరిదిని సత్యన్నారాయణపుం పోలీసులు ఈ రోజు అనగా ది.17.07.2018వ తేది అరెస్టు చేయడం జరిగింది.

**నిందితుని వివరాలు:**

**1) సత్యన్నారాయణపురం, రైల్వే క్వార్టర్స్‌కు చెందిన కండెల్లి శేఖర్(30)**

హత్య జరిగిన వెంటనే అప్రమత్తమైన సత్యన్నారాయణపురం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి వివరాలు సేకరించి అతని కోసం గాలించడం జరిగింది.

విచారణలో...పశ్చిమ గోదావరి జిల్లా, చాగల్లు మండలం, కుంకుడిమిల్లి గ్రామానికి చెందిన చదలవాడ వెంకట రావు(62) తన మూడువ కుమార్తె అయిన జోత్సనకు బాదంపూడి కాపురస్తుడు అయిన కండెల్లి శేఖర్‌కు ఇచ్చి 22.04.2015వ సవత్సరంలో వివాహం చేశారు. విజయవాడ రైల్వే స్టేషన్‌లో టి.ఎక్స్.ఆర్ డిపార్ట్ మెంట్‌లో మెకానిక్‌గా పని చేసేవాడు. తన కుమార్తె జోత్న్న మరియు తన అల్లుడుకి మనస్పర్థలు ఉండేది. ఈ కారణంగా శేఖర్ మరియు జోత్న్న కుటుంభ సభ్యులకి కుటుంబ కలహాలు జరిగేవి. జోత్న్న తమ్ముడు రాజు విజయవాడ, సత్యన్నారాయణపురంలోని రైల్వే ట్రైనింగ్ సెంటర్ ది.13.07.2018వ తేది నుండి ట్రైనింగ్ పొందుతున్నాడు, ది.15.07.2018వ తేది మధ్యహ్నం తన అల్లుడు శేఖర్ కుంకుడిమిల్లి తన ఇంటికి వచ్చి గొడవపడి వెళ్ళి పోయాడు. ది.16.07.2018వ తేది 1 గంట సమయంలో శేఖర్ తన భార్య జోత్న్నకు ఫోన్ చేసి దుర్భాషలాడి మీ అందరిని చంపుతానని బెదిచించడం జరిగింది. అదే రోజు సాయంత్రం సుమారు 04.00 గంటలకు శేఖర్ ఎపి37బిజి0729 నెంబర్ గల ఫల్సర్ బైకుపై రైల్వే క్వార్టర్‌కు వెళ్ళి తన భావ మరిది అయిన చదలవాడ రాజును పథకం ప్రకారం తనతో తెచ్చుకున్న పదునైన కత్తితో వెంటపడి తెచ్చుకున్న కత్తితో దారుణంగా పొడిచి చంపడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు కుంకుడి మిల్లి గ్రామానికి చెందిన చదలవాడ వెంకట రావు(62) సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసి నిందితుడైన **సత్యన్నారాయణపురం, రైల్వే క్వార్టర్స్‌కు చెందిన కండెల్లి శేఖర్(30)**ది.17.07.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

హత్య విషయం తెలిసిన వెంటనే స్పందిచి నిందుతుడ్ని పట్టుకోవడంలో అత్యంత చాకచక్యంగా మరియు వేగంగా చర్యలు తీసుకొన్న సత్యన్నారాయనపురం పోలీసు వారిని ఇంచార్జ్ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతీ రాణా ఐ.పి.ఎస్ గారు అభినందించడం జరిగింది.

--xx--